సమాచారం

నేడు గోదా రంగనాథస్వామి కల్యాణం

మైలార్‌దేవ్‌పల్లి: మైలార్‌దేవ్‌పల్లిలోని శ్రీ వెంకన్న గుట్టపై గోదా రంగనాథస్వామి కల్యాణ మహోత్సవాన్ని శనివారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా తగు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు .అన్నదానం ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

క్లుప్తంగా...

లాటరీ ద్వారా లబ్ధిదారుల ఎంపిక

ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

శంషాబాద్ రూరల్: అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లను కేటాయించడానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. మండలంలోని హమీదుల్లా నగర్‌లో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపు కోసం స్థానికంగా శుక్రవారం గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇక్కడ నిర్మించిన ఇళ్లకు అధిక సంఖ్యలో దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. లాటరీ ద్వారా లబ్ధిదారులకు ఎంపిక చేస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

డ్రంకన్‌డ్రైవ్ కేసు.. ట్రాఫిక్ డ్యూటీ



బండ్లగూడ చౌరస్తాలో ట్రాఫిక్ డ్యూటీ చేస్తున్న సత్యపాల్

బండ్లగూడ: డ్రంకన్‌డ్రైవ్‌లో పట్టుబడ్డ వ్యక్తికి రాజేంద్రనగర్ మెట్రోపాలిటన్ స్పెషల్ కోర్టు శిక్ష విధించింది. నార్సింగి ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేశారు. నార్సింగి పోలీసులకు పట్టుబడ్డ కర్ణాటకకు చెందిన సత్యపాల్‌కు రూ.4 వేల రూపాయల జరిమానాతో పాటు రెండురోజుల పాటు బండ్లగూడ జాగీరు చౌరస్తాలో ట్రాఫిక్ డ్యూటీ చేయాలని ఆదేశించింది. ఈ మేరకు శుక్రవారం నార్సింగి ట్రాఫిక్ పోలీసులతో కలిసి సత్యపాల్ బండ్లగూడ చౌరస్తాలో ట్రాఫిక్ డ్యూటీ చేశారు.

కంప్యూటర్లు రిపేర్ చేయిస్తానంటూ ఉడాయించాడు

- మూడునెలల క్రితం నేషనల్ పోలీస్ అకాడమీ నుంచి తీసుకెళ్లిన ఔట్‌సోర్సింగ్ సిబ్బంది

రాజేంద్రనగర్ : రిపేర్‌కు తీసుకెళ్లిన కంప్యూటర్లను తిరిగి అప్పగించడం లేదంటూ నేషనల్ పోలీస్ అకాడమీ అధికారులు శుక్రవారం రాజేంద్రనగర్ పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... శివరాంపల్లి ఏరియాకు చెందిన చంద్రశేఖర్ నేషనల్ పోలీస్ అకాడమీలో ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేస్తున్నాడు. అకాడమీలోని అధికారులు, ట్రైనింగ్‌కు వచ్చిన వారి కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లతో ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు రిపేర్ చేస్తుంటాడు. మూడు నెలల క్రితం ఏడు కంప్యూటర్ పీసీలను తీసుకెళ్లాడు. అప్పటినుంచి తిరిగి అప్పగించలేదు. ఫోన్ చేస్తే రేపుమాపు అంటూ దాట వేస్తున్నాడు. ఈ క్రమంలోనే శివరాంపల్లి నుంచి ఇల్లు ఖాళీ చేసి బాలాపూర్‌కు వెళ్లాడు. దీంతో అకాడమీ అధికారులు చంద్రశేఖర్‌పై ఫిర్యాదు చేశారు. మూడునెలల తర్వాత ఫిర్యాదు చేయడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రిపేర్‌కు తీసుకెళ్లాడా..డేటా కోసమే చోరీ చేశాడా అన్న చర్చ కూడా సాగుతోంది.

శిల్పారామంలో సంక్రాంతి సంబురాలు



గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల ఆశీర్వాదాలు, జంగమదేవరల నాట్యాలతో శిల్పారామం కళకళలాడింది. మాదాపూర్‌లోని శిల్పారామంలో శుక్రవారం సంక్రాంతి సంబురాలు ప్రారంభమయ్యాయి. ఈనెల 17వ తేదీ వరకు నిర్వహించనున్న ఈ వేడుకలలో గంగిరెద్దుల విన్యాసాలు సందర్శకులను అలరించనున్నాయి. పల్లెటూరిలో కనిపించే హరిదాసులు, జంగమదేవరలు, పిట్టలదొర, బుడబుక్కలు ఎరుకలసాని తదితర కళాకారులు శిల్పారామంలో సందర్శకులను అలరించనున్నారు. కళాకారులు తాము ధరించిన వేషాల చరిత్రను కథల రూపంలో వివరిస్తున్నారు. 14వ తేదీ భోగి పండుగను పురస్కరించుకుని శిల్పారామం ఆవరణలో 11 సంవత్సరాల లోపు పిల్లలకి భోగిపళ్ళు పోయించుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు. సంక్రాంతి సందర్భంగా బొమ్మల కొలువును నిర్వహిస్తున్నట్టు శిల్పారామం ప్రత్యేక అధికారి కిషన్‌రావు తెలిపారు. ప్రతి రోజు సాంస్కృతిక కార్యక్రమాలలో బాగంగా కళామండలం ప్రసాద్‌వే కథాకళి ప్రదర్శన, బాలత్రిపుర సుందరి శిష్యబృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శనలు, చంద్రశేఖర్ శిష్యబృందంచే శ్రీగోదా కల్యాణం నృత్య రూపకాన్ని ప్రదర్శించనున్నారు. శిల్పారామంలో ఎడ్లబండి, బ్యాటరీకార్ సవారీ, బోటింగ్, పిల్లల ఆటస్థలంలతో పాటు హస్తకళా ప్రదర్శన సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. –మాదాపూర్

సాంస్కృతిక కార్యక్రమాలు

సంక్రాంతి సంబురాలలో భాగంగా కళామండలం ప్రసాద్‌వే కథాకళి, రూప శిష్యబృందంచే ఇండియన్ కాన్‌టెంపరరీ డ్యాన్స్ జుగల్బందీ ప్రదర్శన, ప్రముఖ కూచిపూడి నృత్యగురువు చావలి బాలత్రిపుర సుందరి శిష్యబృందం నృత్యప్రదర్శన అలరించింది.













లక్ష్య సాధనకు నిరంతరం శ్రమించాలి



గెలుపొందిన టీమ్‌కు ట్రోఫీ అందజేస్తున్న రంగారెడ్డి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి శ్రీధర్

రాజేంద్రనగర్: యువకులు తమకు నచ్చిన క్రీడలను ఎంచుకుని వాటిలో రాణించేందుకు నిరంతరం శ్రమించాలని రంగారెడ్డి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో జిల్లపల్లి టీమ్ విజేతగా నిలిచింది. రెండో బహుమతి రాజేంద్రనగర్ హనుమాన్‌నగర్ టీమ్ నిలిచింది. రాజేంద్రనగర్ డివిజన్ బీజేవైఎం నాయకుడు రాపర్తి రాకేష్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వై.శ్రీధర్ హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్‌యాదవ్, రాజేంద్రనగర్ డివిజన్ ప్రెసిడెంట్ బాబురావు, రాజలింగం, మల్లేష్, వేణు, అరుణ్, విజయ్, సందీప్‌చారి తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు.. బహుమతులు అందజేత



ముగ్గుల పోటీలో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేస్తున్న నాయకులు

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ మైదానంలో సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాజేంద్రనగర్ డివిజన్ బీజేపీ మహిళా మోర్చ అధ్యక్షురాలు గడీల పద్మావతి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని రంగురంగుల ముగ్గులు వేశారు. ఉత్తమ ముగ్గులను ఎంపిక చేసి బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి పి.కవిత, ద్వితీయ బహుమతి స్వాతి, తృతీయ బహుమతి సి.హెచ్.స్వాతి, 4వ బహుమతి నందిని, 5వ బహుమతి శాలినిలు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ అమరేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్‌లు హాజరై గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి మేరీ సోలమన్, డివిజన్ అధ్యక్షులు జి.బాబురావు, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు వీణాసేవక్, డివిజన్ మహిళా ఉపాధ్యక్షురాలు రమాదేవి, డివిజన్ ప్రధాన కార్యదర్శి స్వప్నారెడ్డి, కార్యదర్శి మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

చెత్త తరలింపు వాహనాలు ప్రారంభం



వాహనాలకు పూజ చేసి ప్రారంభించిన చైర్మన్ నరేందర్ ముదిరాజ్

మణికొండ: మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రోడ్లు, కాలనీల్లోని చెత్త తరలింపునకు ఆరు వాహనాలను శుక్రవారం మణికొండ మున్సిపాలిటీ చైర్మన్ కె.నరేందర్‌ముదిరాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజూ చెత్తను తరలించేందుకు మున్సిపాలిటీ నిధులు రూ. 56లక్షలతో ఆరు వాహనాలను కొనుగోలు చేశామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె. ఫల్గుణ్‌కుమార్, వైస్ చైర్మన్ కె. నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ కె.రామకృష్ణారెడ్డి, మేనేజర్ మల్లారెడ్డి, డీఈ దివ్యజ్యోతి, ఏఈ సాయిమానిక, కౌన్సిలర్ కె.లక్ష్మీనారాయణ, కోఆప్షన్ సభ్యుడు తాజుద్దీన్, నాయకులు ముత్యాలు, బి.రవికాంత్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



చెక్కులను అందజేస్తున్న కార్పొరేటర్ చంద్రశేఖర్

బండ్లగూడ: అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే తెలంగాణ ప్రభుత్వం లక్ష్యమని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ కార్పొరేటర్ తలారీ చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం బైరాగిగూడ ప్రాంతానికి చెందిన కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. నర్సింహ, శివస్వామి, మహేందర్ పాల్గొన్నారు.

నార్సింగిలో..

మణికొండ: నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో 6,7,9,17 వార్డులలో నివసిస్తున్న 11మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ డి.రేఖయాదగిరి, వైస్ చైర్మన్ జి.వెంకటేశ్‌యాదవ్‌లు అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్‌లు ఉషారాణి, పత్తి శ్రీకాంత్, కోఆప్షన్ సభ్యుడు మహమూద్, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సంప్రదాయ ఆనంద పాయెత్రీ

మణికొండ: సంక్రాంతి సంబరాలను గేటెడ్ కమ్యూనిటీలు, కళాశాలలు, పాఠశాలల్లో ఘనంగా నిర్వహించుకుంటున్నారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని ఆనంద పాయెత్రీలో మహిళలు శుక్రవారం ముగ్గులు వేసి, కోలాటాలు, నృత్యాలు చేస్తూ సందడిగా గడిపారు. సాంప్రదాయ దుస్తులలో అలరించారు. అలాగే శనివారం భోగి పండగ చేసుకునేందుకు మణికొండ, నార్సింగి మున్సిపాలిటీల ప్రజలు సిద్ధమయ్యారు. ఇప్పటికే డూడూ బసవన్నలు ఇళ్ల ముందు సందడి చేస్తున్నాయి. కాగా వారం రోజుల నుంచి పలు సంస్థలు మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించి బహుమతులను అందజేస్తున్నాయి.



రోడ్డు ప్రమాదంలో ఆటోడ్రైవర్ మృతి



మృతి చెందిన దిలీప్‌కుమార్

రాజేంద్రనగర్: రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన అత్తాపూర్ ఔట్ పోస్ట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సాయినగర్ కాలనీకి చెందిన దిలీప్‌కుమార్ ఆటోడ్రైవర్. శుక్రవారం ఉదయం ఆటో తీసుకుని నందిముస్లాయిగూడ వైపు వెళ్తున్నాడు. అదుపుతప్పి ఒక్కసారిగా రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టాడు.ఈ ఘటనలో దిలీప్‌కు తీవ్రగాయాలు కావడంతో స్థానికులు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ దిలీప్‌కుమార్ మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలి

తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి కాంగ్రెస్ నేతల వినతి



శంషాబాద్: పట్టణంలోని సర్వేనంబరు 626బై1లోని హెచ్ఎండీఏ స్థలంలోని పదెకరాల భూమిని నకిలీ పత్రాలతో కాజేసేందుకు యత్నిస్తోన్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలంటూ కాంగ్రెస్ నేతలు తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం హెచ్ఎండీఏకు కేటాయించిన స్థలాన్ని అధికార పార్టీ నేతల అండతో నకిలీ పత్రాలు సృష్టించి కబ్జాకు యత్నిస్తున్నారన్నారు. సమగ్ర సర్వే చేసి భూమిని స్వాధీనం చేసుకోవాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో పీసీసీ కార్యదర్శి జ్ఞానేశ్వర్‌ముదిరాజ్, పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ సంజయ్‌యాదవ్, పీసీసీ ఎస్సీసెల్ ఉపాధ్యక్షుడు నరేందర్, ధనుంజయ్, అంజయ్య, శేఖర్‌గుప్తా, నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.



లింగంపల్లి రైల్వేస్టేషన్ కిటకిట..

శేరిలింగంపల్లి: సంక్రాంతిని పురస్కరించుకుని లింగంపల్లి రైల్వేస్టేషన్ ప్రయాణికులతో కిటకిటలాడుతోంది. పండుగలకు స్వస్థలాలకు బయలుదేరిన నేపథ్యంలో రద్దీ పెరిగింది. అదే విధంగా స్పెషల్ ట్రైన్స్ కూడా ఈ స్టేషన్ మీదుగా వెళ్తుండటంతో స్టేషన్ కిటకిటలాడుతోంది. సాధారణ రోజుల్లో ఈ స్టేషన్ నుంచి 9, 10 వేల మంది రాకపోకలు సాగిస్తుండగా, పండగ సీజన్‌లో నిత్యం 18వేల మంది ప్రయాణికులు ప్రయాణం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

సంక్రాంతి.. రాజస్థానీల స్పెషల్ గేవరీ



అమ్మకాని రెడీగా ఉన్న గేవరీలు



గేవరీలను తయారు చేస్తున్న దృశ్యం

జియాగూడ: సంక్రాంతి పండుగను రాజస్థానీలు ప్రత్యేక శైలిలో నిర్వహిస్తారు. పండుగ రెండు రోజుల పాటు తియ్యటి గేవరీలను ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకుని శుభాకాంక్షలు చెప్పుకుంటారు. రాజస్థానీలు అధికంగా ఉండే బేగంబజార్ ప్రాంతంలో గేవరీ ఐటమ్ స్పెషల్. వీటిని నెయ్యి, డాల్డా, చక్కెర, పాలు, మైదా, కోవా, డ్రైఫ్రూట్స్‌తో తయారు చేస్తారు. బేగంబజార్, ఛత్రి, సిద్ధిఅంబర్‌బజార్, అశోక్‌బజార్, చుడిబజార్, స్వస్తిక్, బర్తన్ బజార్, ఫీల్‌ఖానా ప్రాంతాల్లో రాజస్థానీలు తీపి గేవరీలను తప్పకుండా కొనుగోలు చేస్తారు. బేగంబజార్ మహేశ్వరి భవన్, ఫీల్‌ఖానా ప్రాంతాల్లో వీటిని తయారు చేసి విక్రయిస్తున్నారు. వీటి ధర కేజీ రూ.200 నుంచి రూ.400 వరకు ఉంటుంది.

మున్సిపల్ భవనానికి ఓకే..

- సమీకృత మార్కెట్ పక్కనే ఎకరం స్థలం కేటాయింపు
- కొత్త భవన నిర్మాణానికి రూ.4 కోట్లు



శంషాబాద్: మున్సిపాలిటీ నూతన భవన నిర్మాణానికి మార్గం సుగమమైంది. పట్టణంలోని సింప్లెక్స్ మార్గంలో నిర్మాణంలో ఉన్న సమీకృత మార్కెట్ భవనానికి సమీపంలోనే హెచ్ఎండీఏకు సంబంధించిన ఎకరం స్థలాన్ని మున్సిపాలిటీకి కేటాయించారు.

2019లో...

శంషాబాద్ మేజర్ గ్రామపంచాయతీగా ఉండగా, సాతంరాయి, కొత్వాల్‌గూడ, ఊటీపల్లి,తొండుపల్లి , గొల్లపల్లి గ్రామాలతో కలుపుకొని 2019 ఏప్రిల్ నెలలో శంషాబాద్ మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ అయ్యింది. లక్ష జనాభాగా ఉండగా, 25 వార్డులు ఏర్పాటు చేశారు. 2020 జనవరిలో మున్సిపల్ ఎన్నికలు జరగ్గా, తొలి పాలకవర్గం కొలువుదీరింది. మూడున్నరేళ్లుగా శంషాబాద్ గ్రామపంచాయతీకి సంబంధించిన పాత కార్యాలయంలోనే మున్సిపల్ కార్యాలయం కొనసాగుతోంది. దీంతో ఉద్యోగులు, సిబ్బందితో పాటు ప్రజలు కూడా తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. మున్సిపాలిటీకి నూతన భవన నిర్మాణం కోసం మూడేళ్లుగా పలుమార్లు స్థల పరిశీలన జరిగింది. కొవిడ్‌తోపాటు అనువైన స్థలాలు దొరకకపోవడమే జాప్యానికి కారణం.

త్వరలోనే..

సంక్రాంతి పండగ తర్వాత కొత్త భవన నిర్మాణానికి సంబంధించిన టెండర్ ప్రక్రియ కూడా చేపట్టనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. భవన నిర్మాణం కోసం టీయుఎఫ్ఐడీసీ అందించిన రూ. 20 కోట్ల నిధుల నుంచి రూ.4 కోట్లు ఖర్చు చేయనున్నారు.

పనులు ప్రారంభిస్తాం



సమీకృత మార్కెట్ సమీపంలోనే స్థల కేటాయింపు జరిగింది. ప్రజలు, ఉద్యోగులకు సౌకర్యంగా ఉండేందుకు కొత్త భవన నిర్మాణానికి పురపాలక శాఖ నిర్ణయం తీసుకుంది.

–సాబేర్‌అలీ, శంషాబాద్ మున్సిపల్ కమిషనర్

సమాచారం

నేడు గోదా రంగనాథస్వామి కల్యాణం

మైలార్‌దేవ్‌పల్లి: మైలార్‌దేవ్‌పల్లిలోని శ్రీ వెంకన్న గుట్టపై గోదా రంగనాథస్వామి కల్యాణ మహోత్సవాన్ని శనివారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా తగు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు .అన్నదానం ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

క్లుప్తంగా...

లాటరీ ద్వారా లబ్ధిదారుల ఎంపిక

ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

శంషాబాద్ రూరల్: అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లను కేటాయించడానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. మండలంలోని హమీదుల్లా నగర్‌లో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపు కోసం స్థానికంగా శుక్రవారం గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇక్కడ నిర్మించిన ఇళ్లకు అధిక సంఖ్యలో దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. లాటరీ ద్వారా లబ్ధిదారులకు ఎంపిక చేస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

డ్రంకన్‌డ్రైవ్ కేసు.. ట్రాఫిక్ డ్యూటీ



బండ్లగూడ చౌరస్తాలో ట్రాఫిక్ డ్యూటీ చేస్తున్న సత్యపాల్

బండ్లగూడ: డ్రంకన్‌డ్రైవ్‌లో పట్టుబడ్డ వ్యక్తికి రాజేంద్రనగర్ మెట్రోపాలిటన్ స్పెషల్ కోర్టు శిక్ష విధించింది. నార్సింగి ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేశారు. నార్సింగి పోలీసులకు పట్టుబడ్డ కర్ణాటకకు చెందిన సత్యపాల్‌కు రూ.4 వేల రూపాయల జరిమానాతో పాటు రెండురోజుల పాటు బండ్లగూడ జాగీరు చౌరస్తాలో ట్రాఫిక్ డ్యూటీ చేయాలని ఆదేశించింది. ఈ మేరకు శుక్రవారం నార్సింగి ట్రాఫిక్ పోలీసులతో కలిసి సత్యపాల్ బండ్లగూడ చౌరస్తాలో ట్రాఫిక్ డ్యూటీ చేశారు.

కంప్యూటర్లు రిపేర్ చేయిస్తానంటూ ఉడాయించాడు

- మూడునెలల క్రితం నేషనల్ పోలీస్ అకాడమీ నుంచి తీసుకెళ్లిన ఔట్‌సోర్సింగ్ సిబ్బంది

రాజేంద్రనగర్ : రిపేర్‌కు తీసుకెళ్లిన కంప్యూటర్లను తిరిగి అప్పగించడం లేదంటూ నేషనల్ పోలీస్ అకాడమీ అధికారులు శుక్రవారం రాజేంద్రనగర్ పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... శివరాంపల్లి ఏరియాకు చెందిన చంద్రశేఖర్ నేషనల్ పోలీస్ అకాడమీలో ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేస్తున్నాడు. అకాడమీలోని అధికారులు, ట్రైనింగ్‌కు వచ్చిన వారి కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లతో ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు రిపేర్ చేస్తుంటాడు. మూడు నెలల క్రితం ఏడు కంప్యూటర్ పీసీలను తీసుకెళ్లాడు. అప్పటినుంచి తిరిగి అప్పగించలేదు. ఫోన్ చేస్తే రేపుమాపు అంటూ దాట వేస్తున్నాడు. ఈ క్రమంలోనే శివరాంపల్లి నుంచి ఇల్లు ఖాళీ చేసి బాలాపూర్‌కు వెళ్లాడు. దీంతో అకాడమీ అధికారులు చంద్రశేఖర్‌పై ఫిర్యాదు చేశారు. మూడునెలల తర్వాత ఫిర్యాదు చేయడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రిపేర్‌కు తీసుకెళ్లాడా..డేటా కోసమే చోరీ చేశాడా అన్న చర్చ కూడా సాగుతోంది.

శిల్పారామంలో సంక్రాంతి సంబురాలు



గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల ఆశీర్వాదాలు, జంగమదేవరల నాట్యాలతో శిల్పారామం కళకళలాడింది. మాదాపూర్‌లోని శిల్పారామంలో శుక్రవారం సంక్రాంతి సంబురాలు ప్రారంభమయ్యాయి. ఈనెల 17వ తేదీ వరకు నిర్వహించనున్న ఈ వేడుకలలో గంగిరెద్దుల విన్యాసాలు సందర్శకులను అలరించనున్నాయి. పల్లెటూరిలో కనిపించే హరిదాసులు, జంగమదేవరలు, పిట్టలదొర, బుడబుక్కలు ఎరుకలసాని తదితర కళాకారులు శిల్పారామంలో సందర్శకులను అలరించనున్నారు. కళాకారులు తాము ధరించిన వేషాల చరిత్రను కథల రూపంలో వివరిస్తున్నారు. 14వ తేదీ భోగి పండుగను పురస్కరించుకుని శిల్పారామం ఆవరణలో 11 సంవత్సరాల లోపు పిల్లలకి భోగిపళ్ళు పోయించుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు. సంక్రాంతి సందర్భంగా బొమ్మల కొలువును నిర్వహిస్తున్నట్టు శిల్పారామం ప్రత్యేక అధికారి కిషన్‌రావు తెలిపారు. ప్రతి రోజు సాంస్కృతిక కార్యక్రమాలలో బాగంగా కళామండలం ప్రసాద్‌వే కథాకళి ప్రదర్శన, బాలత్రిపుర సుందరి శిష్యబృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శనలు, చంద్రశేఖర్ శిష్యబృందంచే శ్రీగోదా కల్యాణం నృత్య రూపకాన్ని ప్రదర్శించనున్నారు. శిల్పారామంలో ఎడ్లబండి, బ్యాటరీకార్ సవారీ, బోటింగ్, పిల్లల ఆటస్థలంలతో పాటు హస్తకళా ప్రదర్శన సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. –మాదాపూర్

సాంస్కృతిక కార్యక్రమాలు

సంక్రాంతి సంబురాలలో భాగంగా కళామండలం ప్రసాద్‌వే కథాకళి, రూప శిష్యబృందంచే ఇండియన్ కాన్‌టెంపరరీ డ్యాన్స్ జుగల్బందీ ప్రదర్శన, ప్రముఖ కూచిపూడి నృత్యగురువు చావలి బాలత్రిపుర సుందరి శిష్యబృందం నృత్యప్రదర్శన అలరించింది.





లక్ష్య సాధనకు నిరంతరం శ్రమించాలి



గెలుపొందిన టీమ్‌కు ట్రోఫీ అందజేస్తున్న రంగారెడ్డి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి శ్రీధర్

రాజేంద్రనగర్: యువకులు తమకు నచ్చిన క్రీడలను ఎంచుకుని వాటిలో రాణించేందుకు నిరంతరం శ్రమించాలని రంగారెడ్డి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో జిల్లపల్లి టీమ్ విజేతగా నిలిచింది. రెండో బహుమతి రాజేంద్రనగర్ హనుమాన్‌నగర్ టీమ్ నిలిచింది. రాజేంద్రనగర్ డివిజన్ బీజేవైఎం నాయకుడు రాపర్తి రాకేష్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వై.శ్రీధర్ హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్‌యాదవ్, రాజేంద్రనగర్ డివిజన్ ప్రెసిడెంట్ బాబురావు, రాజలింగం, మల్లేష్, వేణు, అరుణ్, విజయ్, సందీప్‌చారి తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు.. బహుమతులు అందజేత



ముగ్గుల పోటీలో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేస్తున్న నాయకులు

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ మైదానంలో సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాజేంద్రనగర్ డివిజన్ బీజేపీ మహిళా మోర్చ అధ్యక్షురాలు గడీల పద్మావతి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని రంగురంగుల ముగ్గులు వేశారు. ఉత్తమ ముగ్గులను ఎంపిక చేసి బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి పి.కవిత, ద్వితీయ బహుమతి స్వాతి, తృతీయ బహుమతి సి.హెచ్.స్వాతి, 4వ బహుమతి నందిని, 5వ బహుమతి శాలినిలు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డాక్టర్ అమరేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్‌లు హాజరై గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి మేరీ సోలమన్, డివిజన్ అధ్యక్షులు జి.బాబురావు, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు వీణాసేవక్, డివిజన్ మహిళా ఉపాధ్యక్షురాలు రమాదేవి, డివిజన్ ప్రధాన కార్యదర్శి స్వప్నారెడ్డి, కార్యదర్శి మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

చెత్త తరలింపు వాహనాలు ప్రారంభం



వాహనాలకు పూజ చేసి ప్రారంభించిన చైర్మన్ నరేందర్ ముదిరాజ్

మణికొండ: మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రోడ్లు, కాలనీల్లోని చెత్త తరలింపునకు ఆరు వాహనాలను శుక్రవారం మణికొండ మున్సిపాలిటీ చైర్మన్ కె.నరేందర్‌ముదిరాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజూ చెత్తను తరలించేందుకు మున్సిపాలిటీ నిధులు రూ. 56లక్షలతో ఆరు వాహనాలను కొనుగోలు చేశామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె. ఫల్గుణ్‌కుమార్, వైస్ చైర్మన్ కె. నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ కె.రామకృష్ణారెడ్డి, మేనేజర్ మల్లారెడ్డి, డీఈ దివ్యజ్యోతి, ఏఈ సాయిమౌనిక, కౌన్సిలర్ కె.లక్ష్మీనారాయణ, కోఆప్షన్ సభ్యుడు తాజుద్దీన్, నాయకులు ముత్యాలు, బి.రవికాంత్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



చెక్కులను అందజేస్తున్న కార్పొరేటర్ చంద్రశేఖర్

బండ్లగూడ: అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే తెలంగాణ ప్రభుత్వం లక్ష్యమని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ కార్పొరేటర్ తలారీ చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం బైరాగిగూడ ప్రాంతానికి చెందిన కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. నర్సింహ, శివస్వామి, మహేందర్ పాల్గొన్నారు.

నార్సింగిలో..

మణికొండ: నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో 6,7,9,17 వార్డులలో నివసిస్తున్న 11మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ డి.రేఖయాదగిరి, వైస్ చైర్మన్ జి.వెంకటేశ్‌యాదవ్‌లు అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్‌లు ఉషారాణి, పత్తి శ్రీకాంత్, కోఆప్షన్ సభ్యుడు మహమూద్, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సంప్రదాయ ఆనంద పాయెట్రీ

మణికొండ: సంక్రాంతి సంబరాలను గేటెడ్ కమ్యూనిటీలు, కళాశాలలు, పాఠశాలల్లో ఘనంగా నిర్వహించుకుంటున్నారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని ఆనంద పాయెట్రీలో మహిళలు శుక్రవారం ముగ్గులు వేసి, కోలాటాలు, నృత్యాలు చేస్తూ సందడిగా గడిపారు. సాంప్రదాయ దుస్తులలో అలరించారు. అలాగే శనివారం భోగి పండగ చేసుకునేందుకు మణికొండ, నార్సింగి మున్సిపాలిటీల ప్రజలు సిద్ధమయ్యారు. ఇప్పటికే డూడూ బసవన్నలు ఇళ్ల ముందు సందడి చేస్తున్నాయి. కాగా వారం రోజుల నుంచి పలు సంస్థలు మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించి బహుమతులను అందజేస్తున్నాయి.



రోడ్డు ప్రమాదంలో ఆటోడ్రైవర్ మృతి



మృతి చెందిన దిలీప్‌కుమార్

రాజేంద్రనగర్: రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన అత్తాపూర్ ఔట్ పోస్ట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సాయినగర్ కాలనీకి చెందిన దిలీప్‌కుమార్ ఆటోడ్రైవర్. శుక్రవారం ఉదయం ఆటో తీసుకుని నందిముస్లాయిగూడ వైపు వెళ్తున్నాడు. అదుపుతప్పి ఒక్కసారిగా రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టాడు.ఈ ఘటనలో దిలీప్‌కు తీవ్రగాయాలు కావడంతో స్థానికులు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ దిలీప్‌కుమార్ మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలి

తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి కాంగ్రెస్ నేతల వినతి



శంషాబాద్: పట్టణంలోని సర్వేనంబరు 626బై1లోని హెచ్ఎండీఏ స్థలంలోని పదెకరాల భూమిని నకిలీ పత్రాలతో కాజేసేందుకు యత్నిస్తోన్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలంటూ కాంగ్రెస్ నేతలు తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం హెచ్ఎండీఏకు కేటాయించిన స్థలాన్ని అధికార పార్టీ నేతల అండతో నకిలీ పత్రాలు సృష్టించి కబ్జాకు యత్నిస్తున్నారన్నారు. సమగ్ర సర్వే చేసి భూమిని స్వాధీనం చేసుకోవాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో పీసీసీ కార్యదర్శి జ్ఞానేశ్వర్‌ముదిరాజ్, పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ సంజయ్‌యాదవ్, పీసీసీ ఎస్సీసెల్ ఉపాధ్యక్షుడు నరేందర్, ధనుంజయ్, అంజయ్య, శేఖర్‌గుప్తా, నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.



లింగంపల్లి రైల్వేస్టేషన్ కిటకిట..

శేరిలింగంపల్లి: సంక్రాంతిని పురస్కరించుకుని లింగంపల్లి రైల్వేస్టేషన్ ప్రయాణికులతో కిటకిటలాడుతోంది. పండుగలకు స్వస్థలాలకు బయలుదేరిన నేపథ్యంలో రద్దీ పెరిగింది. అదే విధంగా స్పెషల్ ట్రైన్స్ కూడా ఈ స్టేషన్ మీదుగా వెళ్తుండటంతో స్టేషన్ కిటకిటలాడుతోంది. సాధారణ రోజుల్లో ఈ స్టేషన్ నుంచి 9, 10 వేల మంది రాకపోకలు సాగిస్తుండగా, పండగ సీజన్‌లో నిత్యం 18వేల మంది ప్రయాణికులు ప్రయాణం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

సంక్రాంతి.. రాజస్థానీల స్పెషల్ గేవరీ



అమ్మకాని రెడీగా ఉన్న గేవరీలు



గేవరీలను తయారు చేస్తున్న దృశ్యం

జియాగూడ: సంక్రాంతి పండుగను రాజస్థానీలు ప్రత్యేక శైలిలో నిర్వహిస్తారు. పండుగ రెండు రోజుల పాటు తియ్యటి గేవరీలను ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకుని శుభాకాంక్షలు చెప్పుకుంటారు. రాజస్థానీలు అధికంగా ఉండే బేగంబజార్ ప్రాంతంలో గేవరీ ఐటమ్ స్పెషల్. వీటిని నెయ్యి, డాల్డా, చక్కెర, పాలు, మైదా, కోవా, డ్రైఫ్రూట్స్‌తో తయారు చేస్తారు. బేగంబజార్, ఛత్రి, సిద్దిఅంబర్‌బజార్, అశోక్‌బజార్, చుడిబజార్, స్వస్తిక్, బర్తన్ బజార్, ఫీల్‌ఖానా ప్రాంతాల్లో రాజస్థానీలు తీపి గేవరీలను తప్పకుండా కొనుగోలు చేస్తారు. బేగంబజార్ మహేశ్వరి భవన్, ఫీల్‌ఖానా ప్రాంతాల్లో వీటిని తయారు చేసి విక్రయిస్తున్నారు. వీటి ధర కేజీ రూ.200 నుంచి రూ.400 వరకు ఉంటుంది.

మున్సిపల్ భవనానికి ఓకే..

- సమీకృత మార్కెట్ పక్కనే ఎకరం స్థలం కేటాయింపు
- కొత్త భవన నిర్మాణానికి రూ.4 కోట్లు



శంషాబాద్: మున్సిపాలిటీ నూతన భవన నిర్మాణానికి మార్గం సుగమమైంది. పట్టణంలోని సింప్లెక్స్ మార్గంలో నిర్మాణంలో ఉన్న సమీకృత మార్కెట్ భవనానికి సమీపంలోనే హెచ్ఎండీఏకు సంబంధించిన ఎకరం స్థలాన్ని మున్సిపాలిటీకి కేటాయించారు.

2019లో...

శంషాబాద్ మేజర్ గ్రామపంచాయతీగా ఉండగా, సాతంరాయి, కొత్వాల్‌గూడ, ఊటీపల్లి,తొండుపల్లి , గొల్లపల్లి గ్రామాలతో కలుపుకొని 2019 ఏప్రిల్ నెలలో శంషాబాద్ మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ అయ్యింది. లక్ష జనాభాగా ఉండగా, 25 వార్డులు ఏర్పాటు చేశారు. 2020 జనవరిలో మున్సిపల్ ఎన్నికలు జరగ్గా, తొలి పాలకవర్గం కొలువుదీరింది. మూడున్నరేళ్లుగా శంషాబాద్ గ్రామపంచాయతీకి సంబంధించిన పాత కార్యాలయంలోనే మున్సిపల్ కార్యాలయం కొనసాగుతోంది. దీంతో ఉద్యోగులు, సిబ్బందితో పాటు ప్రజలు కూడా తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. మున్సిపాలిటీకి నూతన భవన నిర్మాణం కోసం మూడేళ్లుగా పలుమార్లు స్థల పరిశీలన జరిగింది. కొవిడ్‌తోపాటు అనువైన స్థలాలు దొరకకపోవడమే జాప్యానికి కారణం.

త్వరలోనే..

సంక్రాంతి పండగ తర్వాత కొత్త భవన నిర్మాణానికి సంబంధించిన టెండర్ ప్రక్రియ కూడా చేపట్టనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. భవన నిర్మాణం కోసం టీయుఎఫ్ఐడీసీ అందించిన రూ. 20 కోట్ల నిధుల నుంచి రూ.4 కోట్లు ఖర్చు చేయనున్నారు.

పనులు ప్రారంభిస్తాం



సమీకృత మార్కెట్ సమీపంలోనే స్థల కేటాయింపు జరిగింది. ప్రజలు, ఉద్యోగులకు సౌకర్యంగా ఉండేందుకు కొత్త భవన నిర్మాణానికి పురపాలక శాఖ నిర్ణయం తీసుకుంది.
–సాబేర్‌అలీ, శంషాబాద్ మున్సిపల్ కమిషనర్